TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :32 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 21-03-2024 | పేజీలు:4 వెల: 2.00

## లిక్కర్ స్కామ్‌లో బోయినపల్లి అభిషేక్‌కు ఊరట

న్యూఢిల్లీ,ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న బోయినపల్లి అభిషేక్ రావుకు స్వల్ప ఊరట లభించింది. సుప్రీం కోర్టు బుధవారం అభిషేక్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అభిషేక్ భార్య అనారోగ్యంతో ఉందన్న కారణంగా ఐదు వారాల బెయిల్‌ను మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది. అభిషేక్‌ను హైదరాబాద్‌కు వెళ్లేందుకు అనుమతించిన సుప్రీం కోర్టు.. పాస్‌పోర్టును సరెండర్ చేయాలని.. ఆయన ఫోన్ నెంబర్ ఈడీ అధికారులకు ఇవ్వాలని, అలాగే ఆయన భార్యకు హైదరాబాద్‌లోనే చికిత్స అందించాలని షరతులు విధించింది. అలాగే మిగిలిన బెయిల్ నిబంధనలను ట్రయల్ కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంటుందని తెలిపింది. ఈ సందర్భంగా.. ట్రయల్ కోర్టు విచారణపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈడీ కేసుల్లో ట్రయల్స్ జాప్యంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ట్రయల్స్ జాప్యం జరిగితే నిందితులు నెలల తరబడి జైల్లోనే ఉండాల్సి వస్తుంది కదా? అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది. లిక్కర్ స్కామ్‌లో 2022 అక్టోబర్‌లో అభిషేక్‌ను సీబీఐ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల




న్యూఢిల్లీ,మార్చి20: ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం కల్పించారు. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్ల స్క్రూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల ప్రక్రియ సంపూర్ణంగా ముగియనుంది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్‌లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్ర ల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి ఓటమే లక్ష్యం

హైదరాబాద్,మార్చి20: రానున్న వారంత రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్‌లోకి మరిన్న చేరికలు ఉంటాయని భావిస్తున్నారు. ప్రధానంగా పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు చేరబోతున్నారని సంకేతాలు వస్తున్నాయి. తాజాగా చేరిన దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ పార్లమెంట్ బరిలో నిలపాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం. బిజెపికి చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. దానం నాగేందర్ అయితేనే కిషన్ రెడ్డిని ఓడించవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే తొలుత దానంను చేర్చుకునేందుకు పావులు కదిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించి ఖరారు చేసే పనిలో రేవంత్ ఢిల్లీ వెళ్లారు. ఇప్పటివరకు కేవలం మాజీలకు మాత్రమే పరిమితమైన వలసలు సిట్టింగ్‌ల వరకు వచ్చేశాయి. రేవంత్ సర్కార్ కూలిపోతుందంటూ చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డిని అలర్ట్ చేసినట్టు కనిపిస్తున్నాయి. సిట్టింగ్ ఎంపీలు వెంకటేష్ నేత, పసునూరి దయాకర్, రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. లోక్‌సభ ఎన్నికల ముందు వారు పార్టీ మారడం అంత కలవరపెట్టే విషయం కాదు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా పార్టీ మారడం పార్టీ పెద్దలను ఆందోళనకి గురి చేస్తోంది. ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ స్పీకర్ కి ఫిర్యాదు చేశారు. మరోవైపు దానం బాటలోనే ఇంకెంతమంది ఎమ్మెల్యేలు పార్టీని వీడతారో అనే భయం బిఆర్‌ఎస్‌లో మొదలైంది. దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ నుంచి ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలన్న ఆలోచన కారణంగా ముందుగా పార్టీలో చేర్చుకున్నారని ప్రచారం జరుగుతోంది. బీఆర్‌ఎస్‌ఎల్పీని విలీనం చేసుకునే ఉద్దేశంతో చాలా మందితో సంప్రదింపులు జరిపినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేలకు ఉన్న వివిధ రకాల వ్యాపార సమస్యలు, ఇతర అంశాల ఆధారంగా కాంగ్రెస్ నుంచి వస్తున్న ఒత్తిడితో ఎక్కువ మంది పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యేల కదలికలపై బీఆర్‌ఎస్ హైకమాండ్ పరిశీలనచేస్తోంది. ఫిరాయిస్తారు అని అనుమానం ఉన్న ఎమ్మెల్యేలను కేటీఆర్, హరీష్ రావులు బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అధికారంలో లేకపోతే ఎలాంటి బుజ్జగింపులు అయినా పని చేయడం కష్టమన్న వాదన ఉంది. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీల్ని రెండుసార్లు బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ తమ పార్టీలో విలీనం చేసుకున్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో బీఆర్‌ఎస్‌కు అరకొర మెజార్టీ లభించింది. ఆ సమయంలో ఓటుకు నోటు కేసు బయటపడటంతో .. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించి.. ఇతర పార్టీల ఎమ్మెల్యేల ను బీఆర్‌ఎస్ లో చేర్చుకున్నారు కేసీఆర్. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించింది. దీనికి సాక్ష్యంగా 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల ద్వారా తేలిపోయింది. పార్టీ ఫిరాయించిన వారిలో ఒకరిద్దరు తప్ప అందరూ గెలిచారు. కానీ రెండోసారి



భారీ మెజార్టీతో గెలిచినప్పటికీ కేసీఆర్ మరోసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని విలీనం చేసుకున్నారు. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించ లేదు. ఈ ఫిరాయింపు దారులంతా ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయారు. రెండు సార్లు కాంగ్రెస్ ఎల్పీల్ని విలీనం చేసుకున్నా ... తమ పార్టీ గెలిచిందని ఫిరాయింపుల ద్వారా ఏమీ జరగదని,రేవంత్ రెడ్డి సీఎంగా ఎన్నికయిన తర్వాత ప్రకటించారు. అయితే తమ ప్రభుత్వాన్ని జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. అయితే రేవంత్ రెడ్డి ఆ మాటలన్న తర్వాత కూడా ప్రభుత్వ మనుగడపై అదే పనిగా బీఆర్‌ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కడియం శ్రీహరి లాంటి కీలక నేతలు తరచూ లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉండదని చెబుతున్నారు. హస్తం నేతల్ని డిఫెన్స్ లో పడేయడానికి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది అంటూ వారు చేసిన కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలో తీవ్రంగా స్పందిస్తున్నారు. మానవ బాంబులు అవుతామని కూడా ప్రకటించారు. ఇప్పుడు అదే కారణం చూపించి పార్టీ నేతల్ని.. బీఆర్‌ఎస్‌ఎల్పీని విలీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తు న్నారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక పాడి కౌశిక్ రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి మరింత రెచ్చగొట్టినట్టు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జంపింగ్‌ల విషయంలో బీ ఆర్ ఎస్ చేసిన తప్పే మీరూ చేస్తారా అంటూ మాజీ ఎంపి వినోద్ ప్రశ్నించారు. మేము తప్పు చేశాము అని స్వయంగా ఒప్పుకున్నట్లు అయింది. కానీ ప్రభుత్వాన్ని పడగొడతాము అని నేరుగా హెచ్చరికలు జారీ చేసిన తర్వాత.. అదే బాటలో వెళ్లకుండా ఎలా ఉంటారన్నది సహజంగా వచ్చే ప్రశ్న. ప్రభుత్వాన్ని కాపాడుకోలేక పోవడం రేవంత్ రెడ్డి చేతకాని తనం అవుతుంది. ఇదే అవకాశాన్ని ఉపయోగించుకుని రేవంత్ రెడ్డి తన ప్రతాపం చూపిస్తున్నారు. అందుకే చేరికలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు. మా ప్రభుత్వాన్ని కూల్చాలని ప్రయత్నం చేస్తే ఏం చేయాలో మాకు కూడా వ్యూహం ఉందంటూ రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ చేశారు. మేము మొదలుపెడితే మీ పార్టీలో ముగ్గురు లేదా నలుగురు మాత్రమే మిగులుతారని హెచ్చరించారు. చెప్పినట్టే వలసలకు గేట్లు ఎత్తారు. ఆ విషయం స్వయంగా రేవంత్ రెడ్డే చెప్పారు. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరిచింది.

## కవిత అరెస్ట్ పై కేసీఆర్ మౌనం...

హైదరాబాద్,అవినీతి ఆరోపణలు రావడం ఒకెత్తు అయితే... మద్యం కుంభకోణంలో అరెస్ట్ అవ్వడం మరొకెత్తని అంటున్నారు తెలంగాణను పదేళ్లపాటు పాలించిన కేసీఆర్ కు ఇప్పుడు సరికొత్త సమస్యలు చుట్టుముడుతున్నాయని తెలుస్తుంది! గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవ్వడం ఒకెత్తు అయితే... ఈ ఏడాది లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీలో కీలక నేతలు కాంగ్రెస్ వైపు చూడటం మరో సమస్యగా మారిందని.. ఇదే కొనసాగితే వచ్చే ఎన్నికల నాటి సంగతి దేవుడెరుగు.. ఈ లోక్ సభ ఎన్నికల్లో చతికిలపడే పరిస్థితి వస్తుందా సమస్యగా ఉందని అంటున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో తగిలిన దెబ్బ ఎంతో కొంత మానాలంటే.. కచ్చితంగా లోక్ సభ ఎన్నికల్లో సత్తాచాటడం ఇప్పుడు కేసీఆం కో మందున్న అతిపెద్ద సవాల్ అంటే చెప్పాలి! అయితే... ఆ అవకాశాలకు గండి కొడుతూ.. రేవంత్ రెడ్డి డోర్లు ఓపెన్ చేశారని అంటున్నారు. అవి చాలవన్నట్లుగా... ఢిల్లీ మద్యం కుంభకోణంలో కల్వకుంట్ల కవిత అరెస్ట్ ఇప్పుడు కేసీఆర్ కు అటు రాజకీయంగానూ, ఇటు వ్యక్తిగతంగానూ తగిలిన పెద్ద దెబ్బగా చూస్తున్నారని తెలుస్తుంది. అవినీతి ఆరోపణలు రావడం ఒకెత్తు అయితే... మద్యం కుంభకోణంలో అరెస్ట్ అవ్వడం మరొకెత్తని అంటున్నారు. నిన్నమొన్నటివరకు తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకమైన బతుకమ్మకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కవిత.. ఇలా మద్యం కుంభకోణంలో అరెస్ట్ కావడం.. ఆమెతోపాటు, తన ప్రతిష్టకు కూడా ఇబ్బందిని కలిగించిందని కేసీఆర్ భావిస్తున్నారని తెలుస్తుంది. దీంతో... ఏమని స్పందించాలి.. ఎలా స్పందించాలి అంటే కేసీఆర్ మీమాంసలో ఉన్నారని, ఇది బీజేపీ కక్షపూరిత



చర్యగా అభివర్ణించే పరిస్థితి కూడా దాటేసిందని, అందుకే మౌనాన్నే తన భాషగా చేసుకున్నారని అంటున్నారు. ఆ కారణాలే ప్రస్తుతం కవిత అరెస్ట్ విషయంలో కేసీఆర్ మౌనానికి కారణం... పైగా ఇప్పుడు రాజకీయ విమర్శలు చేసే పరిస్థితి దాటిపోయిందని భావిస్తున్నారని సమాచారం ఇవి చాలవన్నట్లుగా మరోపక్క ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో అతిపెద్ద సమస్యగా మారిందని... పైగా బీఆరెస్ ట్రంప్ కార్డ్ హరీష్ రావుతో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారంటూ మీడియాలో కథనాలొస్తున్న వేళ.. ఇది మరింత జటిలమైన సమస్యగా మారబోతుందనే ఆందోళన కేసీఆర్ కోలో మొదలైందనే చర్చ తెలంగాణ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ఈ నేపథ్యంలోనే మరో ఆప్షన్ లేఖ కేసీఆర్ మౌనంగా ఉన్నారని అంటున్నారు.

## మూడోసారి తెలంగాణకు తమిళ వ్యక్తే గవర్నర్



హైదరాబాద్,తెలంగాణ నూతన గవర్నర్ గా సీపీ రాధాక్రిష్ణన్ నియమితుల య్యారు. ప్రస్తుతం ఝూర?ండ్ గవర్నర్ గా ఆయనకు తెలంగాణ బాధ్యతలు అప్పజెప్పటం ఉంది. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. ముచ్చటగా మూడోసారి తమిళనాడుకు చెందిన వ్యక్తినే తెలంగాణ గవర్నర్‌గా నియమించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు నుంచే ఉమ్మడి రాష్ట్రానికి తమిళనాడుకు చెందిన మాజీ సీబీఐ బాస్ ఈఎస్ఎల్ నరసింహన్ గవర్నర్ గా వ్యవహరించేవారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆయన్ను ఇక్కడే ఉంచేసి.. ఏపీకి కొత్త గవర్నర్ ను నియమించారు. నరసింహన్ తర్వాత తమిళి సైను గవర్నర్ గా ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యక్ష రాజకీయాల మీద బోలెడంత ఆసక్తి ఉన్న ఆమె తాజా సార్వత్రిక ఎన్నికల్లో తన సత్తా చాటేందుకు వీలుగా గవర్నర్ పదవికి రాజీనామా చేయండి.. ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టనున్నారు. తమిళనాడులోబీజేపీ ఎంపీగా బరిలోకి దిగి తన సత్తా చాటాలని తపిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తమిళిసై ప్లేస్ లో గవర్నర్ గా నియమితులైన సీపీ రాధాక్రిష్ణన్ సైతం తమిళనాడుకు చెందిన వారే కావటం విశేషంతమిళిసై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గా.. పుదుచ్చేరి ఇన్ ఛార్జి లెఫ్టినెంట్ గవర్నర్ గా వ్యవహరిస్తున్నారు. తాజాగా తెలంగాణకు నియమితులైన రాధాక్రిష్ణన్ పుదుచ్చేరి బాధ్యతల్ని చూడనున్నారు. రెండుచోట్ల పూర్తి స్థాయి గవర్నర్లను నియమించే వరకు రాధాక్రిష్ణనే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. తెలంగాణకు గవర్నర్ ను నియమిస్తూ మంగళవారం రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి రాధాక్రిష్ణన్ రాజ్ భవన్ కు చేరుకున్నారు. ఆయనతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే ప్రమాణస్వీకారం చేస్తారు. గవర్నర్ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని చెబుతున్నారు. గడిచిన రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న ఆయన ఈ రోజు హైదరాబాద్ కు తిరిగి రానున్నారు. ఇక.. రాధాక్రిష్ణన్ బ్యాక్ గ్రౌండ్ విషయానికి వస్తే ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. 1957 మే నాలుగో తేదీన ఆయన తమిళనాడులోని కోయంబత్తూరు స్థానానికి రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఈ రెండుసార్లు బీజేపీ విజయం సాధించింది. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన ఆయన 2016నుంచి 2019 వరకు ఆలిండియా కాయర్ బోర్డు ఛైర్మన్ గా వ్యవహరించారు. తమిళనాడు సీనియర్ బీజేపీ నేతల్లో ఒకరిగా ఆయనకు పేరుంది.

## నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు నష్టపరిహారం ఇవ్వాలి




హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఏకరానికి రూ. 10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఏకంగా రూ. 2500 నుంచి రూ. 3000 మధ్య ఇస్తే సరిపోతాయని నిర్ణయించాం. కానీ కేసీఆర్ రైతు పక్షపాతి కాబట్టి.. రైతులకు మించి ఏం ఉండదని ఎకరానికి రూ. 10 వేల నష్ట పరిహారం ఇచ్చారు అని నిరంజన్ రెడ్డి అన్నారు. ఆ రోజు ఇదే రేవంత్ రెడ్డి, మిగతా కాంగ్రెస్ నాయకులు ఏం మాట్లాడారు..? పంట నష్టపోయిన రైతులకు రూ. 10 వేలు దేనికి సరిపోతాయి. రైతులకు ఏమైనా భిక్షం వేస్తున్నారా..? అని మాట్లాడారు. ఇప్పుడు ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి, పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ. 10 వేలు కాంగ్రెస్ పార్టీ అందించిన బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రకటించారు.మీ చార్యల వల్ల, కరెంట్.. నీళ్లు ఇవ్వక ఎండిపోయిన పంటలు ఎన్ని ఉన్నాయో లెక్కలు తీయాలి. అలాంటి రైతులకు కూడా రూ. 10 వేలు ఇచ్చేందుకు ప్రత్యేక జీవో తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రత్య క్షంగా, పరోక్షంగా రెండున్నర కోట్ల మంది సేద్యాన్ని నమ్ముకొని బతుకుతున్నారు. వారందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది.

100 రోజుల్లోనే రూ. 16,400 కోట్ల అప్పు

ప్రపంచంలోని సంపన్న దేశం అమెరికా నుంచి పేద దేశాలు వరకు అప్పులు అనేది ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలో భాగం. అప్పులు చేసి సంపదను సృష్టిస్తారు. వారు అలా ఎకానమీని పెంచుకుంటారు. అప్పులు కేసీఆర్ తన ఇంటి కోసం చేసిన నీచంగా, చులకనగా మాట్లాడారు కాంగ్రెస్ నేతలు. కేసీఆర్ అప్పులు చేశాడు అని దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు 100 రోజుల్లోనే రూ. 16,400 కోట్లు ఎలా అప్పు చేశారు. ఏదైనా మాట్లాడే ముందు స్పృహతో మాట్లాడాలని రేవంత్‌కు నిరంజన్ రెడ్డి సూచించారు.

## రాజకీయ స్టార్టప్‌లు లాంచ్ చేయాలని చూశారు

న్యూఢిల్లీ,: అంకురాల (స్టార్టప్‌లు) అభివృద్ధి, వ్యాపార ఐడియాలపై మేథోమథనం సాగించేందుకు ఢిల్లీలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న స్టార్టప్ మహాకుంభ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లక్షంగా విమర్శకులు గుప్పించారు.అంకురాల (స్టార్టప్‌లు) అభివృద్ధి, వ్యాపార ఐడియాలపై మేథోమథనం సాగించేందుకు ఢిల్లీలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న స్టార్టప్ మహాకుంభ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లక్షంగా విమర్శకులు గుప్పించారు. చాలా మంది రాజకీయ స్టార్టప్‌లను లాంఛ్ చేయాలని పలుమార్లు ప్రయత్నించారని కానీ వారికి, మీకు (నిజమైన స్టార్టప్‌ల) మధ్య వ్యత్యాసం ఏంటంటే మీరు నూతన ఆలోచనల వెంట పరుగులు పెడుతుంటారని రాహుల్ పరోక్షణను పరోక్షించారు.మీ స్టార్టప్ ఆలోచన విఫలమైన అనంతరం మీరు మరిన్ని నూతన ఆలోచనలకు పదును పెడుతున్నారని అన్నారు. భారత్ సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటోందని వినత్న రీతిలో అభివృద్ధి దిశగా పురోగిస్తోందని ప్రధాని ప్రకటించింది. ఇవాళ భారత్‌లో ఉత్సాహం, సానుకూల శక్తి వెల్లడ'వుతోందని, స్టాల్స్‌ను కలియ'తిరుగుతూ మీ ఆవిష్కరణ'ల'ను చూసిన అనంతరం భారత్ రాబోయే రోజుల్లో ఎన్నో యూనికార్న్‌లు, డెకాకార్న్‌లకు



వేదిక కానుందని అన్నారు.భారత్‌లో ప్రస్తుతం వినూత్న అవకాశాలు వృద్ధి చెందాయి, స్టార్టప్ కల్చర్ పెరుగుతున్నదని ప్రధాన పాత్ర పోషించారు. స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతున్న దని చెప్పారు. భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ కేంద్రమని, దేశంలో 1.25 లక్షలకు పైగా నమోదిత స్టార్టప్‌లున్నాయని, ఇందులో 110 యూనికార్న్‌లు కాగా స్టార్టప్‌ల్లో 12 లక్షల మందికి పైగా ఉద్యోగులన్నార'ని ప్రధాన్ పేర్కొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి కీలక వ్యాఖ్యలు

కర్నూలు : పొత్తులు లేకుండా చంద్రబాబు నిలబడలేడని, అతడో రాజకీయ వికలాంగుడు అంటూ ఎద్దేవా చేశారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పొత్తులను ముందుగా ఊహించిందేనని అంటూ ఎన్ని పార్టీలతో విపక్షాలు పొత్తు పెట్టుకున్నా జగన్ గెలుపును ఆపలేరని అన్నారు.. కర్నూలులో ఆయన మాట్లాడుతూ గతం కంటే వైసిపికి అధిక సీట్లు సాధిస్తామన్నారు. చంద్రబాబు అందితే జుట్టు, అందకపోతే కాళ్లు పట్టుకుంటారని, జుట్టు అందలేదని కాళ్లు పట్టుకున్నారని విమర్శించారు. జగన్ మూడు రాజధానులకు కట్టుబడి వున్నారని స్పష్టం చేశారు తిరిగి అధికారంలోకి వచ్చాక కర్నూలులో న్యాయ రాజధాని చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈనెల 28న నంద్యాలలో, 29న ఎమ్మిగనూరులో 'మేమంతా సిద్ధం' సభలు నిర్వహించనున్నామని పెద్దిరెడ్డి



వెల్లడించారు. ఐదేళ్లలో అమలు చేసిన పథకాలపై జగన్ ఈ సభలో ప్రజలకు వివరిస్తారన్నారు. సిద్ధం సభ సక్సెస్ అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

గురువారం 21-03-2024

# ఓట్లు దండుకోడానికేనా..?

ప్రపంచంలో ఎక్కడైనా పౌరసత్వం జన్మత: లభిస్తుంది. ఇది సహజ పౌరసత్వం. ఇతర దేశాల నుంచి వచ్చి స్థిరపడిన వారికి ఇచ్చేది సహజ పౌరసత్వం. కానీ దేశచరిత్రలో తొలిసారిగా భారత పౌరసత్వ అర్హత పరీక్ష మతం ప్రాతిపదికన జరగబోతుంది. ఈ దేశంలో నివసించే వారంతా భారత పౌరులేనని రాజ్యాంగం ప్రవచిస్తే, ఒకమతం వారు మాత్రం వేరు అంటూ ప్రస్తుత పాలకులు విభజన రాజకీయాలతో రాజ్యాంగాన్నే అవమానిస్తున్నారు. రామజన్మభూమి, కాశ్మీర్ వంటి అంశాలన్నీ ముగిసిపో వడంతో ఈ తాజా అస్త్రంగా నాలుగేండ్లుగా కోల్డ్‌స్టోరేజీలో పెట్టిన పౌరసత్వ చట్ట సవరణ–2019కి ఎన్నికల ముంగిట మోదీ ప్రభుత్వం రూల్స్‌ను రూపొందించింది. లౌకిక భారతాన్ని విచ్ఛిన్నం చేయడానికి వినాశకర చట్టాన్ని తీసుకువచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి ఉపక్రమించే ఈ చట్టం దేశ సమగ్రత, సమైక్యతకు గొడ్డలిపెట్టు. ఎన్నికల్లో లబ్ధిపొందాలన్న యావ తప్ప ప్రజలకు మేలుచేసే ఏ చట్టాలను ఈ ప్రభుత్వం ఏరోజు చేసిన పాపాన పోలేదు. వాస్తవానికి ఈ చట్టానికి వ్యతిరేకంగా 2019లోనే దేశ వ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. ప్రభుత్వ నిరంకశ త్వానికి దాదాపు అనేక మంది బలయ్యారు. అప్పట్లో తాత్కాలికంగా వెనక్కితగ్గి, మరల ఎన్నికల ముంగిట అందునా రంజాన్ ఉపవాసాలు ప్రారంభానికి ముందు రోజున నోటిఫై చేయడం సంఘ్ పరివార్ దుష్ట ఎజెండాకు నిదర్శనం.రోజురోజుకూ పెరిగిపోతున్న ధరలు, నిరుద్యోగం, కుంగిపోతున్న ఆర్థిక వ్యవస్థ లాంటి అంశాలన్నీ పక్కనపెట్టి మతపరమైన సున్నితాంశాలను తెరపైకి తెచ్చి భావోద్వేగాలను రెచ్చగొట్టడం వల్లే ప్రయోజనం పొందాలని బీజేపీ కుతంత్రం. 2019లో ఎన్నికల ముందు పుల్వామా, సర్జికల్ స్ట్రైక్, దేశభక్తి లాంటి అంశాలు ముందుకుతెచ్చినట్టే, ఇప్పుడు సిఎఎ లాంటి అంశాలతో లబ్ధిపొందాలని ఆ పార్టీ చూస్తోంది. పౌరసత్వ సవరణ చట్టాన్ని 2019 డిసెంబర్ 11న పార్లమెంట్‌లో ప్రతిపక్షాల బహిష్కరణ మధ్య అత్యంత అప్రజాస్వామిక రీతిలో ఆమోదింపజేసుకుంది. ఎన్‌డిఎ అభిమానులతో పాటు, బీఆర్ఎస్ ఎంపీలు సైతం ఆనాడు దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ చట్టం ప్రకారం 2014 డిసెంబరు 31కి ముందు పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుండి మనదేశానికి వలస వచ్చిన హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, క్రైస్తవులు, పార్సీలకు భారత పౌరసత్వం ఇస్తారు. ముస్లింలకు మాత్రం ఇవ్వరు. రాష్ట్రాల్లో పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే వారి గుర్తింపు, పేర్ల నమోదు క్రమం నుండి రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా చేసిన ఈ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన రాష్ట్ర ప్రభుత్వాలను మినహాయించింది. ఇది భారత ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తికే విరుద్ధం. ఈ చట్టాన్ని మూడు దేశాలకే పరిమితం చేయడం, మతం ఆధారంగా తీసుకురావడం 1955లో తీసుకొచ్చిన సీఏఏ చట్టానికి, రాజ్యాంగ ప్రాథమిక స్వరూపానికి ఇది పూర్తి వ్యతిరేకం. రాజ్యాంగంలోని 19వ అధికరణం మతపరమైన స్వేచ్ఛను ఇస్తున్నప్పుడు ముస్లింలకు తప్ప ఇత రులకే పౌరసత్వం ఇస్తామని చెప్పడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? శ్రీలంకలో దశాబ్దాలుగా మతపరమైన హింసను ఎదుర్కొంటున్న శ్రీలంక హిందువులను ఎందుకు మినహాయించారు? ఇది తమిళుల పట్ల వివక్ష? ఇప్పుడు ముస్లిములను కాదన్నవారు రేపు క్రైస్తవులను, ఇతర మైనార్టీలను పొమ్మనరన్న గ్యారంటీ ఏంటి? వంటి ప్రశ్నలు కోకొల్లలు. చట్టం ముందు అందరూ సమానమే అని మన రాజ్యాంగం చెబుతోంది. దానిలోని ఆర్టికల్ 14 ప్రకారం కులం, మతం, రంగు, జాతి, ప్రాంతం, భాష ఆధారంగా ఎవరిపట్ల వివక్ష ఉండకూడదు. కానీ సీఏఏను తీసుకువస్తున్నదెందుకు? కనుక ఇది రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలను మార్చే అధికారం పార్లమెంట్‌కు కూడా లేదని కేశవానంద భారతి కేసు తీర్పులో సుప్రీంకోర్టు ఎప్పుడో స్పష్టం చేసింది. తమ రాజకీయ ప్రభావం విస్తరించుకోవడం తప్ప ఇవేవీ పట్టని మన పాలకులు మతాన్ని అడ్డగోలుగా తమ ప్రయోజనాలకు వినియోగిస్తున్నారు. కర్నాటక ఎన్నికల సమయంలో 'జై భజరంగి' అంటూ ఓట్లు వేయాలని ప్రధానమంత్రే స్వయంగా సమర్ధించారు. 'పాకిస్థాన్‌కు వెళ్లండి.. లేదా కబరిస్థాన్‌కు వెళ్లండి' అంటూ వీరంగం వేయడం, బుల్డోజర్లతో నివాసాలను కూల్చివేయడం.. 'కమల' నాయకత్వంలోని ప్రభుత్వాలకు నిత్యకృత్యంగా మారిపోయాయి. 370 సీట్లు ఇవ్వండి.. రాజ్యాంగాన్నే మార్చేస్తాం.. సెక్యులర్ దేశంగా భారత్‌ను ఉంచాం అని బీజేపీ ఎంపీ అనంత హెగ్డే అంటున్నారంటే ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. సీఏఏను అమలు చేయబోమని ఇప్పటికే కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ప్రకటించగా, రాష్ట్రాలు అదే బాటలో నడుస్తున్నాయి. భిన్న మతాలు, ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులకు నిలయమైన మన దేశానికి ఈ చట్టం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. మత మారణహోమాన్ని రగిలించే మతోన్మాదశక్తుల ఆట కట్టించుకు యావద్భారతం ఐక్యంగా పెను కెరటమై లేవాలి. విభజన రాజకీయాలను తిప్పికొట్టాలి.

# సీఏఏ అమెరికాకు ఏం పని!




న్యూఢిల్లీ,మన ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకుంటోంది. గతంలో కూడా ఇలా జోక్యం చేసుకు న్నప్పుడు మన విదేశాంగ శాఖ ఘాటైన సమాధానం ఇచ్చింది. అయినప్పటికీ అమెరికా తన బుద్ధి మార్చు కోలేదు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి విషయంలో భారత్ స్పష్టమైన వైఖరి తీసుకోవాలంటూ అమెరికా సుద్దులు చెప్పింది. దానిపై మన దేశం భారత విదేశాంగ విధానం స్వతంత్రమైనదని ఘాటైన సమాధానమిచ్చింది.ఇప్పుడు మళ్ళీ మన దేశంలో పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూమిల్లర్ చేసి న ప్రకటనపై మన విదేశాంగ శాఖ అదే స్థాయిలో సమా ధానమిచ్చింది.సిఏఏ చట్టంపై భారత ప్రభుత్వ నోటిఫి కేషన్‌ను నిశితంగా పరిశీలిస్తున్నామని మిల్లర్ అన్నారు ఇందులో పరిశీలించడానికి ఏముంది? ఈ నోటిఫికేషన్ ఎంతో పారదర్శకంగా ఉన్నప్పుడు అమెరికా పనికట్టు కుని ఈ ప్రకటన చేయడంలో ఆంతర్యం ఏమిటని మన విదేశాంగ ప్రతినిధి ప్రశ్నించారు. పైగా, ఈ నోటిఫికేషన్ పట్ల తాము ఆందోళన చెందుతున్నామంటూ మిల్లర్ చేసిన వ్యాఖ్యపై మన విదేశాంగ శాఖ ఆక్షేపణ తెలిపింది. అమెరికాని ఆందోళనకు గురి చేసేటంతటి విషయాలేవీ ఈ నోటిఫికేషన్‌లో లేవని మన విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.పాకిస్తాన్, అఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్‌ల నుంచి వచ్చి న ముస్లిమేతరులకు పౌరసత్వాన్ని కల్పిస్తామన్న భారత ప్రభుత్వ నోటిఫికేషన్‌లో అమెరికా ఆందోళన చెందాల్సి న అంశాలేవీ లేవు. ఈ మూడు దేశాల నుంచి భారత్‌కి వచ్చి పౌరసత్వం లేకుండా ఏళ్ళ తరబడి జీవిస్తున్న వారి కి పౌరసత్వం కల్పించడం తన విధిగా భావించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. పైగా ఇది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. పార్లమెంటు నాల్గేళ్ళక్రితం ఆమోదించి చట్టరూపం ధరించిన బిల్లును ఇంతకాలా నికి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ చట్టాన్ని అమలు జేయడం వల్ల ఉత్పన్నమయ్యే పరిణా మాలను ఎదుర్కోవల్సింది భారత్, ఇందుకోసం అమెరికా సాయంకోరలేదు. పైగా, సర్వసత్తాక ప్రతిపత్తి కలిగిన దేశంగా భారత్‌కి ఆ హక్కుఉంది.అమెరికాలో వలస వాద చట్టాల అమలుపై గతంలో వ్యక్తం అయిన అసంతృప్తి,ఆగ్రహాల గురించి భారత్ ఎటువంటి వ్యాఖ్య చేయలేదు. అమెరికా అధ్యక్షునిగా రెండో సారి విజయం సాధించేందుకు డొనాల్డ్ ట్రంప్ ఇమ్మిగ్రేషన్ చట్టాల్లో మార్పులు తీసుకుని రానున్నట్టు ప్రకటించారు.దానిపై అక్కడ ఆందోళన వ్యక్తం అయింది.డిఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్ ఎరైవల్స్ (డిఇసిఏ) విషయంలో ఇప్పటికీ విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి. దేశాధ్యక్ష పదవికి ట్రంప్ మళ్ళీ రిపబ్లికన్ అభ్యర్ధిగా తలపడుతున్నారు.ఇది పూర్తిగా ఆ దేశపు ఆంతరంగిక సమస్యగా భారత్ భావిస్తోంది. అందుకే స్పందించలేదు.మెరిట్ ఆధారిత ఇమ్మిగ్రేషన్ విధానం వివాదాస్పదమైంది. దీనిపై పలువురు ఆందోళ నలు వ్యక్తం చేస్తున్నారు.అలాగే,అమెరికా తీసుకునే నిర్ణయాల్లో కొన్ని ఇతర దేశాల నుంచి వచ్చిన వారికి ఇబ్బందికరంగా ఉన్నాయి. వాటిపై కూడా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇవన్నీ పక్కన పెట్టి మన దేశంలో పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉంది.పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) పై మన దేశంలో నాల్గేళ్ళ క్రితమే ఆందోళనలు జరిగాయి. మళ్ళీ ఆందోళనలకు ప్రతిపక్షాలు సమాయ త్తమవుతున్నాయి. ఇలా ఆందోళనకు ఉపక్రమిస్తున్న వర్గాలు, వ్యక్తులను పురికొల్పడం కోసమే అమెరికా విదేశాంగ ప్రతినిధి ఈ ప్రకటన చేసినట్టు ఉంది.పౌరసత్వ సవరణ చట్టం ఏ దేశపు జాతీయత లేని వ్యక్తుల సమస్యల ను పరిష్కరిస్తుందని మన విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు.మానవహక్కుల విషయంలో భారత్ ఎంతో కాలంగా అనుసరిస్తున్న విధానాలకు అనుగుణం గానే దీనిని రూపొందించినట్టు స్పష్టం చేశారు. భారత్ లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ అమెరికా ఐక్యరాజ్య సమితి వేదికలపై కూడా గగ్గోలు పెడుతోంది. మానవహక్కులకు భారత్‌లో లభిస్తున్న గౌరవం, సమున్నత స్థానం మరే దేశంలోనూ లేదు.ఆ మాటకొస్తే అమెరికా మిత్ర దేశాలైన ఇజ్రాయెల్, ఆస్ట్రేలి యా, బ్రిటన్ తదితర దేశాల్లో మానవహక్కుల పరిస్థితి ఏమంత మెరుగుగా ఉందో ఇటీవల తరచూ వెలువడు తున్న వార్తలే ప్రత్యక్ష నిదర్శనం. ఇజ్రాయెల్ అంతర్జాతీ య చట్టాలను ఉల్లంఘించి పాలస్తీనా స్థావరాలపై జరుపుతున్న దాడులు మానవతకే మచ్చగా ఉన్నాయని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు వ్యాఖ్యానిం చాయి. అమెరికా తనకో న్యాయం, ఇతరులకో న్యాయం అన్నరీతిలో వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ప్రశాంతత గురించి అమెరికా దృష్టికి రాలేదు కాబోలు, అందుకే దాని గురించి ఇంతవరకూ వ్యాఖ్యానించలేదు. సీఏఏ వల్ల ఉత్పన్నమయ్యే మంచిచెడులను భారత్ ఎదుర్కొం టుంది. ఈ విషయంలో అమెరికా జోక్యం చేసుకోవల్సిన అవసరం లేదు. మన విదేశాంగ ప్రతినిధి ఇచ్చిన సమాధానం అంతరార్థం అదే.

# ఉపరితల ద్రోణి ప్రభావం

హైదరాబాద్,పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఒకటి కేంద్రీకృమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ద్రోణిదక్షిణ తమిళనాడు నుంచి అంతర్గత కర్ణాటక మీదుగా పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం వరకు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ ఎల్లుండి కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులు, వడగళ్ళతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం ఉంది. 19న తెలంగాణలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లోని ఏకాంత ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్లవాన పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంది. నగరంలో తేలికపాటి చినుకులు కురిసే అవకాశం ఉంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 23 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 33.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.3 డిగ్రీలుగా నమోదైంది. 71 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి సగటున 0.9 కిలో మీటర్ల ఎత్తులో ద్రోణి వ్యాపించి ఉందని తెలిపారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగానే ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. ఉత్తర కోస్తాంధ్రలో తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమలో ఎక్కువగా వాతావరణం పొడిగా ఉంటుందని చెప్పారు. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.

# విదేశీ పంపిణీలో కోత...




న్యూఢిల్లీ,విదేశాల్లో చదువుతున్న ఆదివాసీ విద్యార్థులను ప్రోత్సహించాల్సిన మోడీ ప్రభుత్వం అందుకు భిన్నంగా వారికి ఇస్తున్న ప్రోత్సాహకాలను భారీగా కుదించింది. బిజెపి పాలనలో తీసుకొచ్చిన నేషనల్ ఓవర్సీస్ డాడ్' (ఎన్ఒసి) సవరించిన నిబంధనలతో ఎన్‌టి విద్యార్థులకు మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ప్రపంచంలో టాప్–1000లో ఉన్న అగ్రశ్రేణి విదేశీ విద్యాలయాల్లో ఎస్‌టి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వారికి పూర్తి నిధులను అందించే లక్ష్యంతో నిబంధనలు సవరించినట్లు కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ గొప్పగా చెబుతోంది. వాస్తవం అందుకు పూర్తి భిన్నంగా ఉంది.నేషనల్‌సీ ఓవర్స్ డాడ్‌షిప్ (ఎన్ఒసి) 1954 నుంచి అమల్లో ఉంది. ఆ పథకం నిబంధనలను 2022 బిజెపి ప్రభుత్వం సవరించడంతో అమలులో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా సవరించిన ఎన్ఒసి నిబంధనలు 4.4 సెక్షన్ ఎ 'మెరిట్ జాబితా తయారీ' ప్రకారం.. 'టాప్–1000 విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికే ప్రవేశం, అధ్యయనం చేస్తున్న ఎస్‌టి విద్యార్థులకు' తొలి ప్రాధాన్యత ఇస్తారు. ఇందులో తప్పేమీ ఉందనుకుంటున్నారా.. బిజెపి ప్రభుత్వ అసలు తిరకాసు ఇక్కడే ఉంది. ఒకవేళ ఈ పథకానికి వ్యక్తి ఎంపికైతే, ఎంపికైనట్లు లేఖ ఇచ్చిన తేదీ నుంచి మాత్రమే డాన్సర్షిప్ ఇస్తారు. పైగా విద్యార్థులకు విశ్వవిద్యాలయాలకు ఇప్పటికే చెల్లించిన ఫీజులు, బీమా మొదలైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేయరు. దీంతో విద్యార్థులకు చాలా నష్టం కలుగుతోంది. ఇంగ్లండ్ వంటి దేశాల్లో కోర్సుల్లో చేరడానికి ముందే విద్యార్థుల ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఫీజు చెల్లించిన విద్యార్థుల పథకానికి ఎంపికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ కాక వారు ఇబ్బందులు పడుతున్నారు.సవరించిన మరో నిబంధన ప్రకారం గిరిజన మంత్రిత్వ శాఖ మాత్రమే ప్రతి విద్యాసంవత్సరంలో 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి పూర్తి సాల్కర్‌షిప్ ఇవ్వాలి. ఈ మంత్రిత్వ శాఖ వద్ద 20 మంది విద్యార్థులకు కావాల్సిన నిధులు ఉండవు. కాబట్టి 20 మంది కంటే తక్కువ విద్యార్థులను మాత్రమే పథకానికి ఎంపిక చేస్తోంది. ఉదాహరణకు 2023–24లో మంత్రిత్వ శాఖ 17 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేసింది. పైగా ఇందులో 15 మంది ఇప్పటికే వివిధ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందారు. వారు ఇప్పటికే ట్యూషన్, ఇతర ఫీజులు చెల్లిస్తున్నారు. మరోవైపు ఎన్ఒసికి ఎంపికైన సోషల్‌సైన్స్ విద్యార్థులు భారత్‌కు సంబంధించిన పరిశోధనలు చేయకుండా కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ నియంత్రణ విధించింది. అదేవిధంగా గిరిజన మంత్రిత్వ శాఖ కూడా ఈ పథకానికి ఎంపికచేసే సోషల్ సైన్స్ విద్యార్థుల సంఖ్యను ఐదు నుంచి రెండుకు తగ్గించింది. ఇలాంటి చర్యలు కుల అణచివేత, ఆదివాసీలను ప్రభుత్వం అణచివేయడం వంటి క్లిష్టమైన సామాజిక సమస్యలపై విద్యార్థుల చర్చలు జరగకుండా చేసే విధానంలో భాగంగా తీసుకున్నవే.ఈ ఏడాది జనవరిలో కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ 2021–22 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఈఐఎస్‌హెచ్‌ఐ) నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం ఉన్నత విద్యను అభ్యసించే ఎస్టీ విద్యార్థుల సంఖ్య పెరిగింది. 2014–15 నుండి 2021–22లో ఉన్నత విద్యలో ఎస్టీ విద్యార్థుల సంఖ్య 65.2 శాతం పెరిగింది. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్‌టి విద్యార్థుల సంఖ్య పెరుగుతోందంటే దాని అర్థం ఉన్నత విద్యావకాశాలను, విదేశీ విద్యావకాశాలను కోరుకునే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందనే. ఇలాంటి నేపథ్యంలో ఎన్ఒసి పథకానికి నిధులు కేటాయింపులు పెంచాలి. పథకానికి ఎంపిక చేసే విద్యార్థుల సంఖ్యను కూడా పెంచాలి. బిజెపి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పథకం నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చింది, విద్యార్థుల సంఖ్య కుదిరింది. మోడీ సర్కారు తీసుకుంటున్న చర్యలు, జాత్యహంకారానికి, ఆదివాసీల పట్ల ఉన్న వివక్షకు నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు.

# సిద్ధం వర్సెస్ ప్రజాగళం...!

అమరావతి,ఏపీలో అధికార వైసీపీ సిద్ధం అంటోంది. ఆ పేరు పెట్టుకునే ఎన్నికల సభలను ఏర్పాటు చేస్తోంది. సిద్ధం పేరుతోనే ఈసారి ఎన్నికలు చుట్టేయాలని జగన్. ఇక తెలుగుదేశం పార్టీ చూస్తే అయిదేళ్లలో ఎన్నో పేర్లతో ప్రజలలోకి వచ్చింది. అందులో బాదుడే బాదుడు అన్నది కొంత విజయవంతం అయింది. ఇదేం ఖర్మ రాష్ట్రానికి మాత్రం పెద్దగా ఆకట్టుకోలేదు. ఇక చంద్రబాబు రా కదలిరా అంటూ ఏపీ అంతటా సభలు జరిగాయి. లోకేష్ యువగళం పేరుతో పాదయాత్రలు చేశారు. ఇపుడు శంఖారావం పేరుతో జిల్లాల టూర్లు చేస్తున్నారు. మోడీ బాబు పవన్ పాల్గొన్న ఉమ్మడి సభకు ప్రజాగళం అని పేరు పెట్టింది టీడీపీ. ఇక మీదట ప్రజాగళం పేరుతో ఎన్నికలు అయ్యేంతవరకూ జనంలో ఉంటూ సభలు నిర్వహించాలని చూస్తోంది ఆ పార్టీ. డ్రెస్సింగ్ రూమ్ లోనే దమ్ము ఇక జగన్ విషయానికి వస్తే సిద్ధం పేరుతో ఏపీలో నాలుగు రీజియన్లలో నాలుగు భారీ సభలు పెట్టారు. దీనితో దాదాపు అన్ని ఏరియాలు కవర్ అయ్యాయని అంటున్నారు. నలభై నుంచి యాభై నియోజకవర్గాల ద్వారా జన సమీకరణ చేసి సభలను విజయవంతం చేశారు. ప్రభుత్వం చేతిలో ఉంది కాబట్టి జనాలను తరలించే విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురుకాలేదు. జనాలు కూడా పెద్ద ఎత్తున వచ్చారు. అలాగే వైసీపీ అధినాయకత్వం వైపు నుంచి చూస్తే కనుక నిధులు అన్ని రకాలుగా ఖర్చు పెట్టారు. ఈ నాలుగు సిద్ధం సభల విషయంలో ఎమ్మెల్యే అభ్యర్థుల మీద ఎలాంటి ఖర్చుల భారం అయితే పడలేదు అని అంటున్నారు. ఇక సిద్ధం సభల కోసం నేరుగా ఒక బస్సుకు పన్నెండు వేల రూపాయల వరకు ఇచ్చారని కూడా టాక్ నడిచింది. అందుకే సక్సెస్ అని అంటున్నారు. ఇక చివరి సిద్ధం సభలో ఎన్నికల మ్యానిఫెస్టో రిలీజ్ చేస్తారని ప్రచారం పెద్ద ఎత్తున చేశారు. దాంతో చాలా మంది హాజరు అయ్యారని అంటారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీని అమలు చేస్తారని, డ్వాక్రా మహిళల రుణ మాఫీ చేస్తారని ప్రచారం సాగింది. దాంతో సభకు భారీ ఎత్తున వచ్చిన వారు ఎన్నికల మేనిఫెస్టో లేకపోవడంతో పూర్తిగా నిరాశ చెందారు. అయినా సరే జనాలు బాగానే హాజరై సక్సెస్ చేశారు. ఇక ఇపుడు టీడీపీ విషయానికి వస్తే ప్రజాగళం పేరుతో జనంలోకి వెళ్తున్నారు. కానీ ప్రజాగళం పేరు బాగా లేదు పవర్ ఫుల్ గా సౌండ్ చేయడం లేదని అంటున్నారు. మేము సిద్ధమని వైసీపీ చెబుతుంటే అది సవాల్ గా ఉంటోంది. జవాబు ధీటుగా ఇవ్వాల్సిన చోట జనరలైజ్ చేసే విధంగా ప్రజాగళం అన్న పేరుతో టీడీపీ వెళ్తోందని అంటున్నారు. ఇక ప్రజా గళం పేరుతో కూటమి నిర్వహించిన మొదటి మీటింగ్ కి జనాలు బాగానే మద్దతు. కానీ నిర్వహణ బాలేదు మైకులు మొరాయించాయి. అలా వీటి విషయాల్లో చూస్తే కొంత ఫెయిల్ అయ్యారు అన్న మాట. కానీ పెద్ద ఎత్తున జనాలను తీసుకుని రావడంలో మాత్రం కూటమి నేతలు సక్సెస్ అయ్యారు. ఇలా సిద్ధం వర్సెస్ ప్రజాగళం అని తీసుకుంటే పేరులో బిగ్ సౌండ్ ఉందని ప్రజాగళం అన్నది సాదాగా ఉందని అంటున్నారు. ఇక ప్రజాగళం సభలో ప్రధాన ఆకర్షణ నరేంద్ర మోడీ. ఆయన దేశ ప్రధాని, మరోసారి ప్రధాని అవుతారని అంచనాలు. పెద్ద కూటమి. ఆయన ఏపీకి ఏమైనా వరాలు ఇస్తారని అంతా ఎదురుచూశారు. కానీ మోడీ నిరాశపరిచారు అని అంటున్నారు. ఇక చూస్తే చంద్రబాబుని ఆయన అనుభవాన్ని గత పాలనను పొగడలేదు. బాబే మీకు సీఎం అవుతారు ఓటు వేసి గెలిపించండి అని కూటమి పెద్దన్నగా జనాలకు మోడీ అప్పీల్ చేయలేదని అంటున్నారు. ఇక ఏపీలో జగన్ ని వ్యక్తిగతంగా మోడీ ఎటాక్ చేయలేదు. ఇది కూడా ప్రజాగళంలో కనిపించిన మరో లోటు అని అంటున్నారు. రాష్ట్రంలో మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారు అని అన్నారు తప్ప జగన్ అవినీతి గురించి ఏమీ డైరెక్ట్ గా చెప్పలేదు. ఇక ఏపీకి పది లక్షల ఇళ్ళు ఇచ్చామని నరేంద్ర మోడీ ప్రజాగళం సభలో చెప్పారు. మరి ఆ ఇళ్ళు ఎక్కడ అని ప్రజలు అడుగుతున్న సందర్భం. మొత్తానికి చూస్తే చిలకలూరిపేటలో ప్రజాగళంలో మోడీ చేసిన ప్రసంగంలో పసలేదని, చంద్రబాబు మోడీని పొగడడానికే సభను పెట్టారని కూడా అంటున్నారు. ఎన్నికల వేడి ఉన్న వేళ ఆ స్థాయిలో ఈ మీటింగ్ జనం మీద ప్రభావం చూపించలేదని అంటున్నారు. మొత్తానికి చూసుకుంటే సిద్ధం వర్సెస్ ప్రజాగళం లో యుద్దానికి మేము సిద్ధం అన్నట్లుగా ప్రజాగళం కొంతమేర సక్సెస్ అయింది అని అంటున్నారు.

# కెసిఆర్ సారథ్యంలోనే పనిచేస్తాం

వరంగల్,కేసీఆర్ సారథ్యంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పనిచేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్నట్లుగా దుష్ప్రచారం జరుగుతోం దని కొట్టిపారేశారు. తనకు పార్టీ మారే ఉద్దేశం లేదన్నారు. బీజేపీలోకి వెళ్తున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని..బీఆర్ఎస్ కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు ఇలా ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. క్యాడర్ అవన్నీ నమ్మవద్దని ఎర్రబెల్లి సూచించారు. ఆనాడు వైఎస్సార్ ఎన్నో ఇబ్బందులు పెట్టిన తాను పార్టీ మారలేదని చెప్పారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావు ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎర్రబెల్లి స్పందించారు. అసలు ప్రణీత రావు ఎవరో కుడా తెలియదన్నారు. నా పేరు చెప్పాలని ప్రణీత రావు మీద అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. బిజినెస్, ల్యాండ్ దందాలు, తప్పుడు పనులు చేసే నాయకులు అధికార పార్టీలోకి పోతున్నారని ఎర్రబెల్లి విమర్శించారు. కాంగ్రెస్ వంద రోజుల పాలన ఫెయిల్ అయిందని ప్రజలు అనుకుంటున్నారని ఎర్రబెల్లి చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటిలు అమలు చేయలేదని.. ఎన్నికల కోసమే డ్రామా చేశారని ఆరోపించారు. కనీసం కేసీఆర్ పెట్టిన పథకాలు కూడా అమలు చేయట్లేదని విమర్శించారు. మాయ మాటలు చెప్పడం, మోసాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటేనని ఎర్రబెల్లి.అన్నారు. మండే వేసవిలో కూడా చెరువులు నింపిన మహానుభావుడు కేసీఆర్ అని ఎర్రబెల్లి కొనియాడారు. నాయకులు పోయినంత మాత్రాన ఏమి కాదని.. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెడితే తాము పోలీస్ స్టేషన్ లో కూర్చుంటామని భరోసా ఇచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమన్న ఎర్రబెల్లి... ఎన్టీఆర్ లాంటి నాయకునికి కూడా ఓటమి తప్పలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీలకు వెళ్లే నాయకులపై బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఫోటోతో గెలిచిన నాయకులు ఇప్పుడు పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ మారిన నాయకులతో క్యాడర్ పోవట్లేదని చెప్పారు. పచ్చని చెట్టుకు ఎండిపోయిన ఆకులు రాలిపోయినట్టు పోతున్నారని అన్నారు. మళ్ళీ చెట్టు చిగురిస్తుంది, కాయలు కాస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎండి పోయిన పొలాలు, కాలిపోతున్న మోటార్లు కనిపిస్తున్నాయని వినయ్ ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. రాష్ట్రంలోని చోటా భాయ్, కేంద్రంలోని బడా భాయ్ కలిసి కేసీఆర్ మీద కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తాను ఫుల్ టైం పొలిటీషియన్ అని తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని చెప్పారు. పార్ట్ టైం పొలిటీషియన్ లు పార్టీ మారిన వచ్చే నష్టం ఏం లేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.

### మావోయిస్టులకు భారీ దెబ్బ...

ముంబయి,మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు–భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోలు చనిపోయారు. తెలంగాణ సరిహద్దు నుంచి మహారాష్ట్రలోనికి మావోయిస్టులు ప్రవేశిస్తుండగా వారిని భద్రత బలగాలు చుట్టుముట్టాయి. పోలీసుల అలికిడి విన్న మావోలు కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు.

# పాలమూరులో పైచేయి ఎవరిది?



మహబూబ్‌నగర్ : లోక్‌సభ ఎన్నికల్లో పాలమూరు స్థానం సర్వత్రా ఆసక్తిరేపనున్నది. ఇక్కడ ఇద్దరు జాతీయ పార్టీల నాయకులు ఉండగా, మరొకరు సిట్టింగ్ ఎంపికే మళ్లీ టికెట్ ఇవ్వడం.. వీరిలో బిజెపి నుంచి ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, కాంగ్రెస్ నుంచి సిడబ్లుసి ప్రత్యేక అహ్వానితు డు, మాజీ ఎంఎల్ఎ, రాహుల్ గాంధీకి అత్యం త సన్నిహితుడు చల్లా వంశీచందర్ రెడ్డి, బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి పోటీలో ఉన్నారు. ముగ్గురికి ముగ్గురు గత 2019 ఎన్నికల్లో బరిలోకి దిగినవారే. ఈసారి కూడా ఆ ముగ్గురే పోటీలో ఉన్నారు. మహబూబ్‌నగర్ లోక్‌సభలో 14 లక్షల 18 వేల 672 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో ఆయనే పాలమూరు లోక్‌సభ ఎన్నికను ఇన్‌చార్జిగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నిక ఆయనకు సవాల్‌గా మారనుంది. మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలమూరు పార్లమెంట్ పరిధిలోకి వచ్చే మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల, షాద్‌నగర్, మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాల అన్నింటినీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే సిఎంతో పాటు ఏడుగురు ఎంఎల్ఎలు అందరూ ఎన్నికను సవాల్‌గా తీసుకోనున్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేలందరికీ సూచించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే పాలమూరుకు ఆ యన వరాల జల్లు కురిపించారు. పాలమూరు అభివృద్ధి బాధ్యతను తానే తీసుకుంటానని ప్రకటించారు.

జితేందర్ రెడ్డికి పదవితో

బిజెపి నుంచి పాలమూరు లోక్‌సభకు పోటీ చేయాలనుకున్న మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి టికెట్ డికె అరుణకు దక్కడంతో తీవ్ర అసంతృప్తి చెందారు. ఈ విషయాన్ని గమనించిన సిఎం రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహానికి పదును పెట్టారు. స్వయంగా జితేందర్ రెడ్డికి ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో జితేందర్ రెడ్డికి ఢిల్లీల్లో ప్రభుత్వ ప్రత్యేక రాష్ట్ర అధికార ప్రతినిధిగా కేబినెట్ ర్యాంక్ పదవి ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారు. జితేందర్ రెడ్డి చేరికతో జిల్లాలో బిజెపికి పెద్ద షాక్ తగిలింది. నియోజక వ ర్గ పరిధిలో ఆయన అనుచరవర్గం, ఓటు బ్యా క్ పెద్ద ఎత్తున ఉంది. ఆయన రెండుసార్లు ఎంపిగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లోకి రావడంతో ఆ పార్టీకి కలిసివస్తుం దని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇక బిజెపిలో టికెట్ ఆశించి బంగపడిన బిసి నేత శాంతికుమార్ కూడా డికె అరుణ పట్ల అంత సానుకూలతగా లేనట్లు తెలుస్తోంది. డికె అరుణ ప్రధాని నరేంద్ర మోడీపైనే ఎక్కువ నమ్మకం పెట్టుకున్నారు. ఆయనకు దేశంలో ఉన్న జనాకర్షణ తనకు కలిసివస్తుందని విశ్వసిస్తున్నా రు. ఇక 2109లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన మన్నె జీవన్ రెడ్డికి 4,11,402 ఓట్లు అంటే 41.78 శాతం ఓట్లు సాధించగా, బిజెపి నుంచి పోటీ చేసిన డికె అరుణకు 3,33,573 ఓట్లు 33.88 శాతం ఓట్లు వచ్చాయి. ఇక కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వంశీచందర్ రెడ్డికి 1,93, 631 ఓట్లు, 19.67 శాతం ఓట్లు నమోదయ్యాయి. అప్ప ట్లో బిఆర్ఎస్ అభ్యర్థి కంటే 77,829 ఓట్లు తక్కువతో అరుణ ఓడిపోయారు. గత ఎన్నికల్లో జితేందర్ రెడ్డి, శాంతికుమార్ బిజెపిలోనే ఉన్నారు. ఈ సారి వారిలో ఒక రు కాంగ్రెస్‌లో చేరగా, మరొకరు అసంతృప్తిగా ఉన్నారు.

# ఎక్కడా లేకుంటే ఇక్కడే?

విజయనగరం:చీపురుపల్లి.. ప్రస్తుత జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షించిన అసెంబ్లీ నియోజకవర్గమిది. టిడిపి, వైసిపి శ్రేణుల్లోనైతే హాట్‌టాపిక్‌గా మారింది. అందుకు కారణం లేకపోలేదు. ఈ నియోజకవర్గంలో వైసిపి నుంచి ఎమ్మెల్యే బరిలో మంత్రి బొత్స సత్యనారాయణ దిగడం ఖాయమైంది. అటు టిడిపి నుంచి 'బలమైన అభ్యర్థి' అంటూ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును పోటీకి సిద్ధం చేస్తున్నారనే ప్రచారం రాష్ట్ర వ్యాప్తంగా చక్కర్లు కొడుతోంది. గంటా ఎక్కడా సీటు దొరక్కపోతే ఇక్కడి నుంచి పోటీకి సిద్ధమవుతున్నారనే చర్చ ఊపందుకుంది. అందుకు తగ్గట్టు ప్లాన్–బి వ్యూహాన్ని కూడా గంటా శ్రీనివాసరావు సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసిన టిడిపి, జనసేన కూటమి.. చీపురుపల్లి, శృంగవరపుకోటలో మాత్రం ఇంకా ఎటూ తేల్చుకోలేకపోతోంది. శృంగవరపుకోటలో పరిస్థితి వేరు. కానీ చీపురుపల్లిలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును బరిలో దింపేందుకు ప్రయత్నాలు సాగింది. భీమిలి విశాఖ, అనకాపల్లి జిల్లాలో ఏదో ఒక నియోజకవర్గంలో అవకాశం దక్కకపోతే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు చీపురుపల్లి నుంచే అనివార్యంగా పోటీచేయడం జరిగింది. అందుకనుగుణంగా ప్లాన్ –బి వ్యూహాన్ని కూడా గంటా ఇప్పటికే రచించారట. చీపురుపల్లిలో గంటానే తగిన అభ్యర్థి అంటూ అంచనా వేయడాన్ని బట్టి మంత్రి బొత్స సత్యనారాయణ చాలా బలమైన అభ్యర్థి అనేది టిడిపి పరోక్షంగా అంగీకరించినట్టే లెక్క. ఇటువంటి స్థానంలో గంటా మాత్రం ఎందుకంత ఈజీగా వచ్చేస్తారన్నది రాజకీయ నాయకుల విశ్లేషణ. అందుకు తగ్గట్టే ఆయన కూడా భీమిలి నియోజకవర్గంలో పోటీకి ఉత్సాహం చూపిస్తున్నారట. అక్కడ కాకపోతే చోడవరం, లేదా ఇంకో స్థానం అంటూ పార్టీ అధినేతకు ఆప్షన్ కూడా చూపిస్తున్నట్టుగా టిడిపీ సీనియర్లలో చర్చ నడుస్తోంది. ఇంతవరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో మాత్రమే పోటీచేశానని, చీపురుపల్లిలో అయితే నాన్ లోకల్ సమస్య, సామాజిక పరంగా ప్రతికూల వాతావరణం ఉంటుందని అధిష్టానం ఎదుటే చెబుతున్నారట. నిజానికి గంటా



ఇంత వరకు తాను కోరుకున్న తొలి స్థానం జాబితాలోనే వచ్చేసేది. మారిన రాజకీయ పరిస్థితుల రీత్యా ఎంతటివారైనా కోరుకున్న చోట కాకుండా, అధిష్టానం సిద్ధమైన చోట నుంచే బరిలో దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకు గంటా ప్రయత్నించి కూడా మినహాయింపు కానట్లు చివరి వరకు, ఫలించకపోతే అధిష్టానం చెప్పిన విధంగా చీపురుపల్లి వైపు దారి చూసుకునే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు. ఓడినా, గెలిచినా... అధికారంలోకి వచ్చినా ప్రతిపక్షంలో ఉన్నా పార్టీలో గానీ, ప్రభుత్వంలో గానీ ఎప్పటిలాగే పదిలం చేసుకునేందుకు గంటా శ్రీనివాసరావు తుదిపోరాటం సాగుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. దీన్ని బట్టి బహుసా ఎమ్మెల్యేగా ఓడినా ప్రభుత్వం ఏర్పడితే మంత్రి వర్గంలో స్థానం ఉండే విధంగా హామీ పొందేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా అర్థమౌతోంది. చీపురుపల్లి నుంచి పోటీచేయడం అనివార్యమైతే ఆలస్యంగా పనిలో దిగమనే పరిస్థితి లేకుండా గంటా తన సొంత మనుషులతో అంతర్గత సర్వేలు చేసుకుంటున్నట్టు సమాచారం. బొత్సతో ఢకొరెటె గట్టి పోటీ ఉంటుందని, పరిస్థితులకు అనుకూలంగా మలుచుకోగలిగితే సానుకూలంగా ఉంటారని ఆయన సొంత సర్వే రిపోర్టుల్లో వచ్చిందట. అందుకే చివరి క్షణాల్లో అనివార్యంగా వెళ్లాల్సి వస్తే అప్పటికప్పుడు ఇబ్బంది పడకుండా గంటా చాపకింద నీరులా తన వ్యూహానికి పదును పెట్టినట్లుగా చూపుతోంది.

# కాంగ్రెస్‌లో చేరిన వైసిపి ఎమ్మెల్యే

విజయవాడ, నంద్యాల జిల్లా నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే టి.ఆర్థర్ మంగళవారం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాను కప్పి సాదరంగా షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. 2019 ఎన్నికల్లో గెలిచిన ఆర్థర్‌కు వైసిపి ఇటీవల టికెట్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో ఆర్థర్ కాంగ్రెస్‌లోకి చేరారు. రానున్న ఎన్నికల్లో నందికొట్కూరు నుంచి హస్తం పార్టీ తరఫున ఆర్థర్ పోటీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తుంది. మొత్తంగా ఎన్నికల ముందు అధికార వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. కర్నూలు జిల్లా నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే ఆర్థర్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం నాడు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో ఆర్థర్ హస్తం గూటికి చేరారు. కండువా కప్పిన షర్మిల పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాగా.. నందికొట్కూర్ నుంచి పోటీచేయడానికి వైసీపీ తరఫున ఆర్థర్‌కు టికెట్ దక్కలేదు. ఈయనకు హ్యాండిచ్చి దారా సుధీర్‌కు టికెట్ వైసీపీ ఇచ్చింది. ఆర్థర్ టికెట్ ఇవ్వొద్దని యువనేత బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ఒకట్రెండు రోజులు తిష్టవేసి మరీ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తికి టికెట్ ఇప్పించుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. గత ఎన్నికల్లో ఆర్థర్ విజయం కోసం కృషి చేసిన బైరెడ్డి.. ఇప్పుడు రివర్స్ అయ్యారు. టికెట్ రాకపోవడాన్ని తీవ్ర అవమానంగా భావించిన ఆర్థర్ ఎట్టి పరిస్థితుల్లో వైసీపీని ఓడించి తీరాలని కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి రంగం సిద్ధం



చేసుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ ఫ్యామిలీతో ఉన్న పరిచయాలతో షర్మిలను సంప్రదించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ నెల 25న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా రిలీజ్ కానుంది. ఈ జాబితాలో ఆర్థర్ పేరు ఉంటుందని ఆయన అభిమానులు, అనుచరులు ఆశిస్తున్నారు. అయితే టికెట్ హామీతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు తెలుస్తోంది. వాస్తవానికి టీడీపీలో చేరాలని అనుకున్నప్పటికీ ఇక్కడ్నుంచి అభ్యర్థి ఉండటంతో టికెట్ రాదని కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని అభిమానులు చెప్పుకుంటున్నారు.

# చంద్రబాబు బెయిల్ రద్దు విచారణ వాయిదా



న్యూఢిల్లీ, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వచ్చే నెలకు సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఏప్రిల్ 16వ తేదీన ఈ పిటిషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్టు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం పేర్కొంది. చంద్రబాబు కుటుంబం ఒక డైరీ పెట్టి... అందులో అధికారుల పేర్లు నమోదు చేస్తున్నట్లు చెపుతోందని, తాము అధికారంలోకి వస్తే... అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోందని ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదులను జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నట్లు ముకుల్‌రోహత్గి చెప్పారు. స్కిల్ కేసులో బెయిల్ మంజూరు తర్వాత... చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయని, నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారన్న ముకుల్ రోహత్గి అన్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని, తక్షణం విచారణ చేపట్టాలని ముకుల్ రోహత్గి కోరారు. కాగా ప్రభుత్వం లేవనెత్తిన ప్రతి అంశానికి తాము సమాధానం ఇస్తామని చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ మూడు వారాల తరువాత చేపట్టనున్నట్లు ప్రకటించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ మరోసారి సుప్రీంకోర్టు విచారణ జరుపనుంది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో తమ వాదనలు, ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందన్న అంశాన్ని కోర్టు పరిగణలోకి తీసుకోలేదని సీఐడీ ప్రధానంగా పిటిషన్‌లో పేర్కొంది. స్కిల్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేయగా.. ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో 50 రోజులకు పైగా రిమాండ్‌లో ఉన్నారు.. ముందు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు.. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే.. దీంతో. స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టు మెట్లు ఎక్కింది.. ఆ పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా బెయిల్ రద్దుపై ఏప్రిల్ 16న పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంటి.. విచారణను వాయిదా వేసింది.

## బిజెపిలో చేరిన మాజీ బ్యూరోక్రాట్

న్యూఢిల్లీ, అమెరికాలో భారత మాజీ రాయబారి తరణ్‌జిత్ సింగ్ సంధు మంగళవారంనాడు అధికారికంగా బీజేపీలో చేరారు. బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శులు వినోద్ తావ్డే, తరుణ్ చుగ్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. కాగా, బీజేపీలో అధికారికంగా చేరిన తరణ్‌జిత్ సింగ్‌కు పంజాబ్‌లోని అమృత్ సర్ నుంచి లోక్‌సభ టిక్కెట్ ఇచ్చే ఆలోచనలో ఆ పార్టీ ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమృత్‌సర్ నుంచి ఆప్ అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ ధలివాల్ పోటీలో ఉన్నారు. కాగా, పార్టీలో తనకు అవకాశం కల్పించిన బీజేపీ అధినాయక త్వానికి సంధు కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి సేవలు అందించేందుకు వీలుగా తన కొత్త జర్నీ మొదల వుతోందన్నారు. తనను ప్రోత్సహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు కృతజ్ఞతలు చెప్పారు. 'గత పదేళ్లుగా ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి చాలా దగ్గరగా పనిచేశారు. ముఖ్యంగా అమెరికా, శ్రీలంకతో సంబంధాలపై పనిచేశాను. అభివృద్ధి అంశంపై ప్రధాని ఎక్కువగా ఫోకస్ చేశారు. ఇవాళ అభివృద్ధి అనేది చాలా ముఖ్యం. ఇదే అభివృద్ధి అమృత్‌సర్‌కు కూడా చేరాలి' అని ఆయన అన్నారు.

# కామ్రేడ్స్ మధ్య రెడ్ లైట్! కూటమిలోనే కుంపట్లు



హైదరాబాద్, లోక్‌సభ గోదాలోకి దూకేందుకు కామ్రేడ్స్ సిద్ధమవుతున్నారు. వామపక్షాల ఐక్యత పక్కకుపెట్టి ఎవరికి వారే ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు రాజకీయ ఎత్తుగడలను రచిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలుగా ఉన్న సీపీఐ, సీపీఎం రాష్ట్రంలో మాత్రం సొంత పార్టీ ఏజెండాలతోనే ప్రజల్లోకి వెళ్లేందుకు సన్నహాలు చేస్తున్నాయి. అయితే.. ఈ రెండు పార్టీల మధ్య నిర్ణయాత్మక శక్తిగా ఉన్న కాంగ్రెస్ ఇప్పటి వరకు వామపక్షాల పొత్తులపై ప్రస్తావించడం లేదు. దీంతో వామపక్షాలు మాత్రం ఇంకా ఆశలతోనే ఉన్నాయి. సీపీఐ ఇప్పటికే భువనగిరి, కరీంనగర్, వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి పోటీచేయనున్నట్లు ప్రకటించింది. అయితే.. కాంగ్రెస్‌తో అవగాహన కుదిరితే భువనగిరి స్థానానికి పరిమితం అయ్యే ఆలోచనలో కూడా ఉంది. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్‌తో మంతనాలు జరుపుతున్నారు.

భువనగిరి, కరీంనగర్ కోసం సీపీఐ పట్టు

గతంలో ఖమ్మం నుంచి పోటీచేసి ఓటమి చవిచూసిన నారాయణ అవకాశం కల్పిస్తే తిరిగి పోటీచేసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. ప్రధానంగా కమ్యూనిస్టుల ప్రాభల్యం ఉన్న కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీకి ఆయన ఈసారి సిద్ధమవుతున్నారు. సింగరేణి బొగ్గు బావి కార్మిక సంఘాల్లో ప్రాబల్యం ఉన్న సీపీఐ కరీంనగర్ స్థానాన్ని కూడా కోరుకుంటుంది. భువనగిరి లేదా కరీంనగర్‌పై కాంగ్రెస్‌తో పట్టుపట్టే అవకాశాలు అధికంగా ఉన్నట్టు సమాచారం అందుతోంది.

కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ, ప్రతివ్యూహాలపై సీపీఐ రాష్ట్ర కార్యవర్గంలో నిర్ణయాలు తీసుకుకొనున్నారు. ఈనెల 21, 22న జరగనున్న సీపీఐ కార్యవర్గ సమావేశానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా రానున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయనున్న లోక్‌సభ స్థానాలపై చర్చజగనున్నట్లు కామ్రేడ్స్ అంటున్నారు. కాంగ్రెస్ పొత్తుకు సై అనకపోతే ముందుగా ప్రకటించిన నాలుగు లోక్‌సభ స్థానాల్లో పోటీకి సీపీఐ సిద్ధం అవుతోంది. అయితే.. ఇప్పటికే కాంగ్రెస్ పొత్తుతో ఒక శాసన సభస్థానాన్ని గెలుచుకున్న సీపీఐ.. లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే వ్యూహం అనుసరించేందుకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

ఒంటరిపోరుకే సిద్ధమవుతున్న సీపీఎం

శాసనసభ ఎన్నికల్లో ఒంటరిగా 19 నియోజకవర్గాల్లో పోటీచేసిన సీపీఎం.. తిరిగి అదే పంథా అవలంభించేందుకు సిద్ధమవుతోంది. సీపీఐ భువనగిరి స్థానం నుంచి పోటీకి సిద్ధమవుతున్నా.. సీపీఎం కూడా అదే లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అవసరమైన రాజకీయ ప్రక్రియ ప్రారంభించింది. జాతీయ స్థాయిలో ఎన్‌డీఏకి వ్యతిరేకంగా ఆవిర్భవించిన ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షం అయినప్పటికీ.. రాష్ట్రంలో కలిసివచ్చే వామపక్షాలతో కలిసి భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీకి సిద్ధమవుతోంది. అయితే.. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపేందుకు యత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌తో అవగాహన కుదిరినా.. కుదరకపోయినా భువనగిరి నుంచి పోటీ చేయడం ఖాయమని ఆపార్టీకి చెందిన పోలిట్ బ్యూరో సభ్యుడు స్పష్టం చేశారు.

## ఎస్ఐగా చెలామణి అవుతున్న యువతి అరెస్ట్

నల్లగొండ, గతేడాది కాలంగా నకిలీ ఎస్ఐగా చెలామణి అవుతున్న మాళవిక అనే యువతిని పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన యువతి మాళవిక తాను శంకర్ పల్లి ఎస్ఐని అని అందరినీ నమ్మించింది. ఆఖరికి పెళ్లి సంబంధానికి కూడా యూనిఫామ్‌లో వెళ్లింది. అయితే పెళ్లి సంబంధం కుదుర్చుకునేందుకు అబ్బాయి తరపు వారు వివరాలు ఆరా తీశారు. ఉన్నతాధికారులను సంప్రదించడంతో అసలు విషయం బయటపడింది. మాళవిక నకిలీ ఎస్ఐ అని గుర్తించారు. కాగా మాళవికను రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. మాళవిక నార్కట్ పల్లికి చెందిన యువతి అని, నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన ఆమె 2018లో ఆర్‌పీఎఫ్ ఎస్సై పరీక్ష రాసిందని తెలిపారు. కంటి సమస్య ఉండడంతో వైద్య పరీక్షల్లో ఆమె క్వాలిఫై కాలేదని వివరించారు. నల్గొండలో మాళవికను అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు. శంకర్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్నట్లు నమ్మించిందని పేర్కొన్నారు. ఆర్‌పీఎఫ్ ఎస్సైని అని చెప్పుకున్న ఆమె యూనిఫామ్, ఐడీ కార్డులను కూడా తయారు చేసుకుందని రైల్వే పోలీసులు వివరించారు. ఉద్యోగం రాలేదని తల్లి తండ్రులు బాధ పడుతుండడంతో ఆమె ఈ పని చేసినట్లు తేలిందన్నారు.

# జంప్ జిలానీలు ఇంకెందరో?

హైదరాబాద్, తెలంగాణ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలు.. గోడ దూకడానికి సిద్ధమవుతున్న నేతల తీరు బీఆర్ఎస్ పార్టీకి తలనొప్పిగా మారింది. అధికారం దక్కించుకుని దూకుడుమీదున్న కాంగ్రెస్ పార్టీ.. తెరవెనుక ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలే లక్ష్యంగా పావులు కదుపుతున్నట్టు సమాచారం. ఇప్పటికే పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్‌లో చేరారు. ఇలాంటి సమయంలో తమ పార్టీలోకి 20 నుంచి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వస్తారంటూ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బాంబ్ పేల్చారు. ఇక.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం దూకుడు పెంచింది. బీఆర్ఎస్ నేతలంతా బీజేపీలో చేరాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. వీలైనన్ని ఎక్కువ ఎంపీ సీట్లలో గెలవాలనుకుంటున్న కమలం పార్టీ.. బీఆర్ఎస్ నేతలనే టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది.

హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే..

తాజా పరిణామాలను పరిశీలిస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్‌కు గడ్డు కాలం నడుస్తున్నట్టు పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ పార్టీకి చెందిన నేతలు కొందరు బాహాటంగానే చెప్పేస్తున్నారు. గ్రామస్థాయి నేతల నుంచి ఎమ్మెల్యేల వరకు.. బీఆర్ఎస్ నేతలంతా బీజేపీలో చేరాలని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బహిరంగంగానే పిలుపునిచ్చారు. ప్రెస్ మీట్ పెట్టి మరీ బీఆర్ఎస్ నేతలకు ఆహ్వానం పలికారు. ఈ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎవరైనా పార్టీ మారాలనుకుంటే వాళ్లిష్టం. కానీ, రాజకీయాల్లో హత్యలు ఉండవు.. కేవతం ఆత్మహత్యలే ఉంటాయని స్పష్టం చేశారు. ఒకరిద్దరు వెళ్లిపోయినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టం లేదన్నారు కేటీఆర్. ప్రభుత్వాలు మారగానే.. రాజకీయాలు మారడం సహజం అంటూ ప్రస్తుత పరిస్థితులను స్పష్టం చేశారు.




లోక్‌సభ ఎన్నికల ముందు మరింత హీట్..

ప్రతిపక్షంలో కూర్చోడానికి ఇబ్బంది పడే ఎమ్మెల్యేలు అధికారపక్షం వైపు రావడం కూడా చాలా కామన్. అయితే.. లోక్‌సభ ఎన్నికల ముందు ఈ జంపింగ్ ఎపిసోడ్.. రాజకీయాలను హీటెక్కిస్తోంది. నేను గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అయిపోతుందని ఇటీవలే సీఎం, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించగా.. అంతలోనే బీఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి బాటలోనే మరికొంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పార్టీ మారబోతున్నారని, దీంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారబోతున్నదనే ప్రచారం జరుగుతోంది. కాగా, వంద రోజులు పూర్తిగా పాలనకే టైమ్ కేటాయించామని కానీ తమ ప్రభుత్వాన్ని పడగొడతామంటూ ప్రతిరోజు బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలని తిప్పి కొట్టడంలో ఇక నా రాజకీయం ఏంటో చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఈ రాజకీయ వేడిలో ఇంకా అనేకమంది పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com